ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 5, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## నిర్లక్ష్యానికి నో చెప్పండి.. ప్రాణాలకు ప్రాధాన్యం ఇవ్వండి




వివరాలు 3లో..



# రోడ్డుపై అడ్డగోలుగా పార్కింగ్

**- సత్తిబాబు హోటల్ వద్ద వాహనదారులకు ఇక్కట్లు - హోటల్ యజమానుల నిర్లక్ష్యంతో అవస్థలు**

ఉప్పల్ మార్చ్ 4 మన ప్రజాశక్తి ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా దగ్గర గల సత్తిబాబు బిర్యానీ హోటల్ వద్ద అడ్డగోలు పార్కింగ్ తో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు హోటల్ వద్ద సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఇక్కడికొచ్చే వారు అడ్డగోలుగా రోడ్డు పైననే పార్కింగ్ చేస్తున్నారు. దీనిని సరి చేయాల్సిన హోటల్ యజమానులు సైతం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.దీంతో కష్టమర్లు రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో వచ్చిపోయే ప్రజలు, వాహనదారులు ఇబ్బంది. పడుతున్నారు.ఇదే ప్రాంతంలో పిస్తా హౌస్, రాఘవేంద్ర హోటల్ వీటికి తోడు సత్తిబాబు బిర్యానీ హోటల్ వద్ద వాహనాల పార్కింగ్ కారణంగా వాహనదారులు,

## మియాపూర్‌లో ఎండిఎంఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

**- 12.6 గ్రాముల డ్రగ్ స్వాధీనం చేసుకున్న మియాపూర్ పోలీసులు**

వివరాల4లో..



## అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలి

**-మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

**- మూడుచింతలపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట**

వివరాలు 5లో..






## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యాచరణను సమర్థంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి04(ప్రజా జ్యోతి): జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు రాజేశ్వరి,

# గ్రామ రథసారథులకు ముచ్చింతలో శిక్షణ

**-గ్రామ ప్రణాలికలపై నిపుణులచే అవగాహన శిక్షణ కార్యక్రమం**
**-శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న తలకొండపల్లి సర్పంచ్‌లు**



**తలకొండపల్లి మార్చ్04 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు,గ్రామ పాలనపై అవగాహన కల్పించేందుకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని స్వర్ణభారతి ట్రస్టు అధ్వర్యంలో 5 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు ఎర్పాటు చేసారు.మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కొన్ని మండలాల సర్పంచ్ శిక్షణ తరగతులలో మార్పులు చేర్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు.నాలుగో విడతగా మార్చ్02 నుండి మార్చ్07 వరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి,ఆమనగల్ మండలాలలోని సర్పంచ్‌లు శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని స్వర్ణభారతి ట్రస్టు అధ్వర్యంలో జరిగే శిక్షణ,అవగాహన సదస్సులకు బుధవారం హాజరయ్యారు.ఈ శిక్షణలో 24 కీలక అంశాలపై,ముఖ్యంగా పంచాయతీ రాజ్ చట్టం,విధులు,నిధుల వినియోగం,గ్రామ ప్రణాళికలపై నిపుణులతో ఈ శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.ప్రతీ విడతలో రెండు బ్యాచ్‌లు..ఒక్కో బ్యాచ్‌కు 50 మంది చొప్పున శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ఒక్కో బ్యాచ్‌కు ఐదు రోజుల శిక్షణతో పాటు అవగాహన సదస్సులు మరియు వారికి భోజన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు కటికెల శేఖర్ యాదవ్,కాసు శ్రీనివాస్ రెడ్డి,డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి,మ్యాకం వీరేశలింగం,వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,కొప్పు యాదయ్య,దాసరి మల్లేష్,కడారి శేఖర్ యాదవ్,కానుగుల అతని మల్లేష్,జీనుకుంట్ల చంద్రశేఖర్,చిగురింతల రమేష్,గుల్ల సూధకర్,కొర్ర శీరిష కృష్ణ నాయక్,వడ్త్యావత్ శంకర్ నాయక్,బైరపాక జంగమ్మ బాలస్వామి,పాత్లావత్ విజయ దాస్ నాయక్,సభావట్ రమేష్ నాయక్,కేతావత్ శ్రీను నాయక్ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# సురంగల్‌కు ఆర్టీసీ బస్ సర్వీసులు పునఃప్రారంభం చేయాలి

**-ఎమ్మెల్యే కాలె యాదయ్యకు**
**14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ వినతి**



**మొయినాబాద్, మార్చ్ 04 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామానికి గతంలో ఉన్నట్లుగా ఆర్టీసీ బస్ సర్వీసులను పునఃప్రారంభించాలని 14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్, ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు.కరోనా అనంతరం వరంగల్ వైపు నడుస్తున్న బస్సులు సమయపాలన పాటించకపోవడంతో గ్రామ ప్రజలు, విద్యార్థులు, రైతులు, దినసరి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. బస్సుల షెడ్యూల్ సక్రమంగా సిద్ధం చేసి ప్రజల రవాణా సౌకర్యాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గడ్డం అంజిరెడ్డి లావణ్య, మాజీ వార్డ్ సభ్యులు కర్రల భాస్కర్, ఎలుగని అశోక్ గౌడ్, మేకల శివ, ఎలుగని ఓం ప్రకాష్ గౌడ్, ఎలుగని చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.మెహిదీపట్నం డిపో మేనేజర్ బి వి కే మూర్తిని కలిసిన కౌన్సిలర్ శ్రీధర్, గ్రామ ప్రజలకు అనుకూలంగా సమయపాలనతో బస్సులు నడపాలని కోరారు. దీనికి స్పందించిన డిపో మేనేజర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఇంటర్మీడియట్ మరియు ఎస్ఎస్‌సి పరీక్షల దృష్ట్యా ప్రత్యేక బస్సులు కేటాయించామని, పరీక్షలు పూర్తయిన వెంటనే సురంగల్‌కు అదనపు బస్సులు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.సురంగల్ క్వార్టర్స్‌లో విద్యుత్ సమస్యకు త్వరలో పరిష్కారంసురంగల్ 14వ వార్డులోని క్వార్టర్స్ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఎమ్మెల్యేకు వివరించగా, 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అవసరమని సూచించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత డీఈకి ఫోన్ చేసి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రధానమైన శాఖ:అడిషనల్ కమిషనర్ ఎస్ వై ఖురేషి



**శేరిలింగంపల్లి,మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వానికి ఈ శాఖ ద్వారా రావాల్సిన ఆదాయనికి ఎలాంటి నష్టం లేకుండా వచ్చేట్టు చూడటం ఈ శాఖ ముఖ్య కర్తవ్యం. ఇటీవల గ్రూప్ వన్ పరీక్షద్వారా డిప్యూటి కలెక్టర్లుగా ఎంపికైన 45 మందికి వివిధ ప్రభుత్వ శాఖలపై అవగహన కల్పించే ఉద్దేశ్యంతో కల్పించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం కొరకు బుధవారం అబ్కారీ శాఖ పనితీరును తెలుసుకునేందుకు నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ ఎస్. వై. ఖురేషీ,స్వాగతం పలుకగా,డిప్యూటి కమిషనర్ శీలం శ్రీనివాస్ ఎక్సైజ్ చట్టాలు, శాఖ పని తీరులతో పాటు ఇతర అంశాలపై ప్రొబేషనరీ డిప్యూటి కలెక్టర్లకు వివరించారు.అబ్కారీ భవన్‌లోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది.ప్రొబేషనరీ డిప్యూటి కలెక్టర్ లు వ్యక్తం చేసిన ప్రశ్నలకు,సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.తెలంగాణ ఎక్సైజ్ చట్టము– 1968, సెక్షన్ 17 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలో మద్యం పాలసీ రూపొందించుకునే వీలు కల్పిస్తుందని తెలిపారు. తెలంగాణలో 2620 మద్యం షాపులు ఉన్నాయని,వీటి ఎంపికకు రెండు సంవత్సరాలకు ఒక సారి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా జరుగుతుందని,ఇదే తీరులో బార్ల ఎంపిక కూడ ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ నియమిత కమిటీ నిర్ణయించిన ధరకు తయారీదారులైన డిస్టిలరి, బ్రూవరీలు మద్యాన్ని హోల్ సేల్ సంస్థ అయిన తెలంగాణ బివియరేజెస్ కార్పొరేషన్ కు సరఫరా చేస్తారు. ఈ మద్యాన్ని టీజీబీసీఎల్ డిపోల ద్వారా ఏ4 మద్యం షాపులు, బార్లకు పంపిణీ చేయగా,అక్కడి నుండి అంత్య కొనుగోలుదారులకు అమ్మకాలు జరుగుతాయని వివరించారు. అన్ని విషయాలపై ప్రొబేషనరీ డిప్యూటి కలెక్టర్లు లేవనేత్తిన ప్రశ్నలకు విపులంగా సమాధానాలు ఇచ్చారు. ఈ సెషన్ ముగిసిన అనంతరం అందరిని యునైటెడ్ స్పిరిట్ లిమిటెడ్, మద్యం తయారీ పరిశ్రమ (డిస్టిలరీ) లో తయారీ ప్రక్రియ పరీశీలనకు రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ అదేశాల మేరకు తీసుక వెళ్లారు. అందరిని సంబంధిత అడిషనల్ కమిషనర్ సురేష్ రాథోడ్ మద్యం తయారీ విధానంపై దగ్గరుండి అవగహన కల్పించారు.



# శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

**ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ మార్చి 4 ప్రజా జ్యోతి** శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం ఇందిరానగర్, రామంతపూర్ లో వార్షిక బ్రహ్మోత్సవముల్లో భాగంగా జరిగిన కళ్యాణం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతపూర్ బి ఆర్ ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ లో చిన్నారి నందన జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్ మార్చ్ 4 (ప్రజా జ్యోతి)** అల్వాల్ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో చిన్నారి నందన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి నందన మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో సురేష్ కుమార్, కల్యాణి, లక్ష్మీ దేవి, రాములమ్మ, కిషోర్ కుమార్, వైష్ణవి, అద్వైత్, శివాంక్ తదితరులు పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా కొనసాగాయి.

# చిట్టిపోలు వారి వివాహ వేడుకలలో పలువురు రాజకీయ నాయకులు

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ మార్చ్ 4 ప్రజా జ్యోతి** నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తోడికోడలు కూతురు, ( బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ అన్న రమేష్--ఉదయశ్రీ దంపతుల కుమార్తె ) యోగిత వివాహ వేడుక పీర్జాదిగూడలోని శ్రీ పలని కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించబడింది కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీం-ర్వదించారు. ఈ శుభకార్యానికి మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎల్‌బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్లు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరై వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు ఈ వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య సాంప్రదాయబద్ధంగా ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది.

## వార్డులో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తా

### - చేవెళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్



**చేవెళ్ల మార్చి 04(ప్రజా జ్యోతి):** 13వ వార్డు లో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తానని చేవెళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు (కేసారం)లో వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్ బుధవారం పర్యటించారు. వార్డు అధికారితో కలిసి వీధి దీపాలు, పాత బోర్లు పరిశీలించారు. వాడుకలో లేని బోరుకు ఫ్లషింగ్ చేయిస్తానని తెలిపారు. స్మశానవాటికలో వాటర్ ట్యాంక్, నల్లాలు, బండలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక సదుపాయాల మెరుగుదలకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి దాతల చేయూత అవసరం



**చేవెళ్ల మార్చి 04 (ప్రజా జ్యోతి):** మల్కాపూర్ గ్రామంలోని శ్రీ భువనేశ్వరీ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం ను మరింత వైభవంగా తీర్చిదిద్దేందుకు దాతల సహకారం అవసరమని దేవాలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కమిటీ సంకల్పించిందని వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో కళ్యాణ మండపం నిర్మాణం, కోనేరు నిర్మాణం, హోమగుండం ఏర్పాటు, రాజగోపురం నిర్మాణం, ఆలయ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులు చేపట్టబోతున్నట్లు కమిటీ వెల్లడించింది. కమిటీ సభ్యులు దాతలను పుణ్యకార్యంలో భాగస్వాములు కావాలని, తమ వంతు సహకారం అందించి దేవాలయ అభివృద్ధికి చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ సేవలో భాగస్వామ్యం కావడం మహా పుణ్యమని, దాతలందరికీ శ్రీ భువనేశ్వరీ అమ్మవారి, మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి దాత పాత్ర అమూల్యమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన..బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. మసీద్ బండ కార్యాలయంలో మియాపూర్,హఫీజ్ పేట్ డివిజన్ల నాయకులు మసీద్ బండ గ్రామ మహిళలు,జిహెచ్ఎంసి కార్మికులతో హోలీ పండుగ సంబరాలు జరుపుకున్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వసంత రుతువుకు స్వాగతం పలికే రంగుల సంబరమే హోలీ పండుగ అని. చెడుపై గెలిచిన మంచికి సంకేతమని. సమత, మమతలకు చిహ్నంగా,పేదా- పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు లేకుండా రంగుల్లో అంతా కలిసి పోయి ఆనందాలను పంచుకునే పండుగే హోలీ అని తెలుపుతూ,ఈ హోలీ తెలంగాణ రాష్ట్ర శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు,ఐశ్వర్యం,సంతోషాన్ని తీసుకురావాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమణయ్య, సత్య నారాయణ రాజు,గుండె గణేష్ ముదిరాజ్, విష్ణు దత్, రాజు ముదిరాజ్, దేవేందర్ రావు, శ్రీను,శ్రీనివాస్ యాదవ్,రాము,అమర్నాథ్ రెడ్డి, కమలేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో... అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు





**తలకొండపల్లి మార్చ్04 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి..బుధవారం అన్ని గ్రామాలలో ప్రజలు హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. రంగుల పండుగ. హోలీ వేడుకలు మంగళూరు రాత్రి కామ దహనంతో ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో ప్రధాన కూడళ్ళలో బుధవారం ఉదయం నుంచి యువత, పెద్దలు, చిన్నారులు హోలీ పండుగ సందడి చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు ప్రేమ,ఆప్యాయత కనబరుస్తూనే తీరొక్క రంగులు చల్లుకున్నారు. ఆయా గ్రామాలలో యువత డీజే పాటలతో,బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ రంగుల పండుగను రంగుల మయం చేశారు. చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం ద్వారా ప్రేమ ఆప్యాయతతో హోలీ పండుగకు మరింత ప్రాధాన్యత పెరిగింది. పండుగలు కేవలం సంబరాలు మాత్రమే కాదని సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తుందని పెద్దలు చెబుతారు. హోలీ వేడుకలు సోదర భావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సహజమైన రంగుల్ని వాడడం ద్వారా ప్రకృతిని సంరక్షించుకోవాలన్న సందేశాలను గ్రామాల్లో మరింత ముందుకు తిసుకుపోవాలని సూచించారు. గ్రామాల్లో మహిళలు హోలీ. .హోలీల రంగా..హోలీ చెమ్మకే లీల..హోలీ అంటూ జానపదులు పాడుతూ ఆకట్టుకు న్నారు. ముందు తరాలకు పండగ సంస్కృతి సంప్రదాయాలను అందించేలా పండగ పరామర్ధాన్ని వివరించేలా పండగను తలకొండపల్లి మండలంలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు..

## తప్పిపోయిన బాలుడి ఆచూకీ లభ్యం: బాలుడు క్షేమం

### - ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి

**శేరిలింగంపల్లి,మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** గండిపేటలోని గండి మైసమ్మ ఆలయ పరిసరాల్లో తప్పిపోయిన బాలుడిని (3) నార్సింగి పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాలతో కాపాడారు. నిన్న సాయంత్రం తెల్లాపూర్ గ్రామానికి చెందిన వడ్డే వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఆలయ సమీపంలో వెంకటేష్ ముఖం కడుక్కుంటున్న సమయంలో, పక్కనే ఉన్న ఆయన కుమారుడు అభిమన్యు అదృశ్యమయ్యాడు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఘటన తీవ్రతను గుర్తించిన నార్సింగి ఇన్స్పెక్టర్ హరికృష్ణా రెడ్డి వెంటనే నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఆలయ పరిసరాల్లోని ప్రతి ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించగా, సమీపంలోని పొదల్లో బాలుడు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీధి కుక్కలు బాలుడిని పొదల్లోకి లాక్కెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ దాడిలో బాలుడికి స్వల్ప గాయాలు కావడంతో వెంటనే కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్య సాయం అందించారు. ప్రస్తుతం బాలుడు క్షేమంగా ఉన్నాడని,సకాలంలో స్పందించి తమ కుమారుడిని ఆచూకీని గుర్తించి, ప్రాణాపాయం నుంచి తప్పించిన పోలీసు బృందాన్ని బాలుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అభినందించారు. భక్తులు తమ పిల్లలు, విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.



# ప్రమాదకరంగా మారిన మ్యాన్ హోల్ గుంత

### - మ్యాన్ హోల్ సమస్యను పరిష్కరించిన తెలంగాణ జాగృతి నాయకురాలు కొల్లూరు భారతి కుమార్

**శేరిలింగంపల్లి,మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదినాగుడా డివిజన్ పరిధిలోని మదినాగుడా ద్వారకా నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో నడిరోడ్డుపై ఉన్న మ్యాన్ హోల్ పైకప్పు లోపలికి కూరుకుపోయి గజంలోతు గుంత ఏర్పడింది. నిత్యం వందలాదిమంది కాలనీవాసులు వాహనదారులు ఈ దారిలో ప్రయాణిస్తుంటారు. చిన్న పిల్లలు కూడా ఇదే దారి గుండానే స్కూలుకు వెళుతుంటారు. మదినాగుడా కాలనీవాసులు మ్యాన్ హోల్ సమస్యను కొల్లూరు భారతి కుమార్ కురుమ దృష్టికి తీసుకు రాగానే సంబంధిత అధికారులతో చర్చించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకుని డ్రైనేజీ మ్యాన్ హోల్ సమస్యను సంబంధిత అధికారులతో కలిసి పరిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకురాలు కల్లూరు భారతి కుమార్ కురుమ,మదినాగుడా ద్వారకా నగర్ వీకర్ సెక్షన్ కాలనీవాసులు, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే అతిపెద్ద మానవ హక్కుల సంస్థ అయిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్

ప్రపంచంలోనే అతిపెద్ద మానవ హక్కుల సంస్థ అయిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీ నెనవత్ రాంధన్ నాయక్ గారిని నియమించింది. ఈ నియామక ఉత్తర్వులు డెన్మార్క్‌లోని (అంతర్జాతీయ పరిపాలనా కేంద్రం)నుండి 2026 మార్చి 1న అధికారికంగా జారీ చేయబడ్డాయి. శ్రీ నెనవత్ రాంధన్ నాయక్ గారు తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా, కంది మండలం, మామిడిపల్లి గ్రామానికి చెందినవారు. గ్రామీణ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా శ్రీ నెనవత్ రాంధన్ నాయక్ గారు తమ ప్రయాణంలో తోడ్పడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ సేవకు, ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు నిరంతరం శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే మహిళలు, బాలలు, ఆదివాసీలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని, ప్రభుత్వ విభాగాలు మరియు ప్రజల మధ్య సమన్వయం కల్పిస్తూ పారదర్శకమైన విధానంలో సేవలు అందిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ మరింత బలోపేతం కావడానికి తన వంతు పాత్ర పోషిస్తానని ఆయన స్పష్టం చేశారు.



# హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

## - అంబరానంటిన హోలీ సంబరాలు







**బోయిన్ పల్లి, మార్చి 4.(ప్రజా జ్యోతి):** మేడ్చల్ శాసనసభ్యుడు మల్లారెడ్డి బోయిన్‌పల్లి లోని తన నివాసంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. చిన్ననాటి నుంచి హోలీ పండుగను పెద్ద ఎత్తున జరుపుకుంటున్నానని మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బ్యాండ్ వాయిస్తూ అందరితో కలిసి నృత్యాలు చేస్తూ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ప్రపంచంలో శాంతి నెలకొనాలని, ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం తగ్గి సాధారణ పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షించారు. ఇదే నెలలో తమ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం ఉన్నందున ఈ ఏడాది హోలీ పండుగ తనకు ఎంతో ప్రత్యేకమని ఎమ్మెల్యే మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, గజ్జల నాగేష్ ,టిఎల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఎండిఎంఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

## - 12.6 గ్రాముల డ్రగ్ స్వాధీనం చేసుకున్న మియాపూర్ పోలీసులు



**శేరిలింగంపల్లి, మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత ఎండిఎంఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామని మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిన్న మధ్యాహ్నం (మార్చి 3వ) తేదీ విశ్వంభర కాలనీ పార్క్ సమీపంలో ఒక వోక్స్ వ్యాగన్ కారులో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మియాపూర్ పోలీస్,మాదాపూర్ ఎస్ఓటి బృందం మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో అక్కడికి చేరుకుని సదరు వాహనాన్ని తనిఖీ చేశారు. పోలీసులను గమనించి నిందితులు పారిపోయే ప్రయత్నం చేయగా,వారిని చేజ్ చేసి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామన్నారు. ?వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, కార్ డ్యాష్ బోర్డ్‌లోని జిప్‌లాక్ కవర్‌లో తెల్లటి క్రిస్టలైన్ పదార్థం లభ్యమైందన్నారు. డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది 12.6 గ్రాముల ఎండిఎంఏ గా నిర్ధారణ అయిందని తెలిపారు. నిందితులు బేరి హనుమంతు (27), భూమని మహేష్ (26), కాసం ఆదర్శ్ (28)లను అరెస్ట్ చేసి విచారించగా, వారు బెంగళూరు నుంచి ఈ డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక లాభాలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. నిందితుల నుంచి డ్రగ్స్‌తో పాటు, ఒక వోక్స్ వ్యాగన్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ?ప్రస్తుతం నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, ఈ డ్రగ్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కుకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించామన్నారు. డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను నాశనం చేస్తోందన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగం గురించి మీకు ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు నాయకుల పరామర్శ



**తలకొండపల్లి/కడ్తాల్ మార్చ్04 (ప్రజాజ్యోతి):** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్క మంగమ్మ వృద్ధాప్యంతో బాధపడుతూ వారి స్వగ్రామంలో మంగళవారం మరణించారు. వారి స్వగ్రామం కడ్తాల్ మండల పరిధిలోని చెల్లంపల్లి గ్రామానికి బుధవారం మాజీ మంత్రులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,లక్ష్మారెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మర్రి జనార్ధన్ రెడ్డిలు హాజరై గుర్క మంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతులకు 40 శాతం సబ్సిడీతో డ్రోన్లు

## - మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్



**చేవెళ్ల మార్చి 04 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకానైజేషన్ ( 2025--26) పథకం కింద రంగారెడ్డి జిల్లాకు 10 వ్యవసాయ డ్రోన్లను 40 శాతం సబ్సిడీపై మంజూరు చేసింది. రైతులు, ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు మహిళా సంఘాలు ఈ సబ్సిడీతో డ్రోన్లను పొందవచ్చని మండలం వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. అగ్రి డ్రోన్ల వినియోగం ద్వారా సస్యరక్షణ, పంటల పర్యవేక్షణ, పీటక, కీటకనాశక స్ప్రేయింగ్ వంటి పనులు తక్కువ ఖర్చుతో, వేగంగా, సమర్థవంతంగా జరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. ఆయా సంఘాల సభ్యులు ఈ నెల 15వ తేదీకి ముందుగా చెవెళ్ల వ్యవసాయ కార్యాలయంలో అప్లికేషన్ చేసుకోవాలని సూచించారు.

# నూతనంగా స్పెషల్ కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్ కి బాధ్యతలు చేపట్టిన శ్రీమతి పమేలా సత్పతి కలిసి శుభాకాంక్షలు



నూతనంగా స్పెషల్ కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్ కి బాధ్యతలు చేపట్టిన శ్రీమతి పమేలా సత్పతి ఐఏఎస్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశాం. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్. హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

## ఐటీ కారిడార్లోని జంక్షన్ల విస్తరణను పరిశీలించిన సీసీపీ వెంకన్న



**శేరిలింగంపల్లి, మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** హెచ్సిటీ ప్రాజెక్టో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని శేరిలింగంపల్లి జోన్లో చేపట్టిన జంక్షన్ల విస్తరణ పనులను బుధవారం సీసీపీ వెంకన్న అధికారులతో కలిసి పరిశీలించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఆదేశాల మేరకు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. పనులలో ఇబ్బందులు తలెత్తకుండా,ప్రయాణీకులు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా సూచించారు. జంక్షన్ల అభివృద్ధితో ఐటీ కారిడార్లో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోనున్నట్లు సీసీపీ వెంకన్న తెలిపారు. హెచ్సిటీ ప్రాజెక్టో భాగంగా ఖాజాగూడ, సైబరబాద్ కమిషనరేట్, ట్రిపుల్ ఐటీ జంక్షన్లలో విస్తరణ పనులు కొనసాగుతున్నాయన్నారు. పనులు జరుగుతున్న సమయంలో ప్రయాణీకులు సిబ్బందితో సహకరించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ శ్యాంకుమార్, ప్రాజెక్ట్ ఈఈ నమ్య నాయక్, ఏసీపీ వెంకటరమణ, టీపీఎస్ అక్బర్, ప్రాజెక్ట్ ఏఈ రాజేష్లు పాల్గొన్నారు.

## రంగురంగుల హోలీ ఆనందాలకు హరివిల్లు: అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** పురాణాల హితిహాసంలో హోలిక అనే రాక్షసి పై చెడుపై మంచి విజయానికి ప్రతీక జరుపుకునే ఈ పండుగను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి బల్దియా కార్మికులతో హోళీ సంబరాలు జరుపుకొన్నారు. సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్నా వారిని హక్కును చేర్చుకుని వారికి తోడుగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆరోగ్యపరిరక్షణకై '100' రోజుల ప్రణాళిక



**తలకొండపల్లి మార్చ్04 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఆరోగ్య పరిరక్షణకై '100' రోజుల ప్రణాళిక కార్యక్రమం మొదటి రోజు బుధవారం రాంపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6సంవత్సరాల నుండి 18సంవత్సరాల పిల్లలం దరికీ,ప్రభుత్వ పాఠశాల పిల్లలో న్యూట్రిషన్ డెఫిషియన్సి గుర్తించడము,రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించడము,వ్యక్తిగత పరిశుభ్రతను,అవగాహన కల్పించడం,మానసిక రుగ్మతలను గుర్తించడము,ఒత్తిడి నివారణకు యోగా కౌన్సిలింగ్ లాంటివి నిర్వహించడము జరుగుతుందని హెచ్ఎఫ్ రేవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి గర్భిణులను గుర్తించి వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి బాలింతను గుర్తించి వారి వారికి పుట్టిన పిల్లల పట్ల ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి మరియు వ్యాధి నిరోధక టీకాలు వాటి ప్రాముఖ్యత గురించి తెలిపే విధంగా ఈ వంద రోజుల ప్రణాళికలో వివరించడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసు మహిళలకు,రక్త హీనత,ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని సూచించారు. ఏప్రిల్ నెలలో ప్రతి ఒక్కరికీ షుగర్ మరియు బ్లడ్ ప్రెజర్ పరీక్షలు చేస్తారని ఎవరికైనా సమస్యలు ఉంటే గుర్తించి తగిన మందులు ఇస్తామని తెలిపారు. మే నెలలో అంటూ వ్యాధులు రాకుండా మరియు హార్ట్ స్ట్రోక్ తగలకుండా ప్రజలకు తెలియజేసి వారికి సరైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పావని,అంగన్ వాడి ఉపాధ్యాయులు మాదు పద్మ,లక్ష్మి దేవి ఆశా వర్కర్ జంగమ్మ,ఆయాలు మీసాల సునీత,కాకి నాగమణి మహిళలు,విద్యార్థులు తదితరులున్నారు..

# లక్ష్మారావుగూడ గ్రామంలో విషాదం...

## -జోగు పెద్ద వెంకటయ్య అకాల్ మరణం

**షాబాద్ మార్చి 04( ప్రజాజ్యోతి )**షాబాద్ మండల్ పరిధిలోని లక్ష్మారావుగూడ గ్రామంలో విషాదం నెలకొంది. జోగు పెద్ద వెంకటయ్య నిన్నరాత్రి (03-03-2026)అ-కాల్ మరణం చెందారు. ఆయన మరణవార్త గ్రామంలో తెలిసిన వెంటనే బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు. మరణానంతరం కుటుంబానికి తక్షణ సహాయంగా గ్రామ సర్పంచ్ శ్రీ-రంగాపురం కుమార్, ఉప సర్పంచ్ బొబ్బిలి చెన్నారెడ్డి కలిసి రూ. 15,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అత్యవసర పరిస్థితుల్లో అంత్యక్రియల ఖర్చులకు సహాయం అందజేస్తామని తెలిపారు. అంత్యక్రియల నిర్వహణలో సహకరించిన గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘ సభ్యులకు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభివందనాలు తెలిపారు. గ్రామస్తుల ఐక్యతకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, జోగు పెద్ద వెంకటయ్య సాదాసీదా జీవితం గడిపిన వ్యక్తి అని, గ్రామ



కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. పేదవారికి అత్యవసర నిధి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు సూచించారు.

# రోడ్డుపై అడ్డగోలుగా పార్కింగ్

## - సత్తిబాబు హోటల్ వద్ద వాహనదారులకు ఇక్కట్లు
## - హోటల్ యజమానుల నిర్లక్ష్యంతో అవస్థలు

**ఉప్పల్ మార్చ్ 4 మన ప్రజాశక్తి** ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా దగ్గర గల సత్తిబాబు బిర్యానీ హోటల్ వద్ద అడ్డగోలు పార్కింగ్ తో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు హోటల్ వద్ద సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఇక్కడికొచ్చే వారు అడ్డగోలుగా రోడ్డు పైననే పార్కింగ్ చేస్తున్నారు. దీనిని సరి చేయాల్సిన హోటల్ యజమానులు సైతం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కష్టమర్లు రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేస్తుండడంతో వచ్చిపోయే ప్రజలు, వాహనదారులు ఇబ్బంది. పడుతున్నారు. ఇదే ప్రాంతంలో పిస్తా హౌస్, రాఘవేంద్ర హోటల్ వీటికి తోడు సత్తిబాబు బిర్యానీ హోటల్ వద్ద వాహనాల పార్కింగ్ కారణంగా వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సత్తిబాబు హోటల్ యాజమాన్యం స్పందించి పార్కింగ్



విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులు కోరు తున్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ట్రాఫిక్ పోలీసులపై ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలి

## -మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్
## -మూడుచింతలపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**శామీర్ పేట్,మార్చి 04,(ప్రజాజ్యోతి)** పెద్దమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సిపల్ కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. సంస్కృతీ సంప్రదాయలను కాపాడుకుంటూ, సమాజ ఐక్యత కోసం ముదిరాజ్ సోదరులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామాభివృద్ధి, సమాజ హితం కోసం ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా అడుగులు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో మూడుచింతపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి, ముడిచింతలపల్లి కౌన్సిలర్ లు నీరజ్ గౌడ్, నవీన్ నాయక్,చినలచ్చి సరిత శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,చంద్రశేఖర్ యాదవ్, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు తప్పెట్ల నరేందర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీశైలం, ఉపాధ్యక్షురాలు సింగం విజయలక్ష్మి, రమ్య, వంగ రవీందర్ రెడ్డి, సుధాకర్ నాయక్, వీరేష్ నాయక్, రాయ్ శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, నరేష్ పటేల్, గూగుల్ లోతు వెంకటేష్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్సై భరత్ భూషణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మానేయ యాదవ్

**మోమిన్ పేట మార్చ4. ప్రజా జ్యోతి)** నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన జి భరత్ భూషణ్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మానేయ యాదవ్, లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం యాదవ్, దేవేందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి లు కలిశారు.



# నిర్లక్ష్యానికి నో చెప్పండి.. ప్రాణాలకు ప్రాధాన్యం ఇవ్వండి

### - చేవెళ్ల ఏసిపి కిషన్ గౌడ్

### - చేవెళ్లలో "అరైవ్--అలైవ్" రోడ్డు భద్రత అవగాహన

**చేవెళ్ల, మార్చి 04 (ప్రజా జ్యోతి):** రోజురోజుకూ పెరుగుతున్న రహదారి ప్రమాదాల నేపథ్యంలో చేవెళ్లలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్--అలైవ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆసుపత్రి ప్రాంగణంలో, గ్రామీణ ర్యాలీలతో సందేశాత్మకంగా సాగింది. ముందుగా చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఏసీపీ, కిషన్ గౌడ్, సీఐ భూపాల్ శ్రీధర్, డిటెక్టివ్ సీఐ ఉపేందర్ మెడికల్ సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పిలుస్తారని, ఆ సమయంలో గాయపడిన వారిని తక్షణమే ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వివరించారు. ప్రమాద బాధితులకు సమయానికి వైద్యం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, కార్లు నడిపేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

**చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోబస్టాండ్ ఆవరణలో అవగాహన**

రోడ్డు భద్రతపై ఎస్సై శిరీష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ




కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి వార్డు కౌన్సిలర్లు పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

**చన్వల్లిలో నినాదాల హోరు**

చేవెళ్ల మండలం చన్వల్లి గ్రామంలో ఎస్సై వనం శిరీష గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీకి యువత, విద్యార్థులు ఉత్సాహంగా స్పందించారు. ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ ర్యాలీలో "హెల్మెట్ ధరించండి -- ప్రాణాలు కాపాడండి", "సీట్‌బెల్ట్ పెట్టుకోండి -- సురక్షితంగా చేరండి", "మద్యం మానండి -- కుటుంబాన్ని కాపాడండి" వంటి నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కూడా రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించడం అత్యవసరమని పేర్కొన్నారు. చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారించగలవని గుర్తుచేశారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన పీఏసీ చైర్మన్ గాంధీ

### - కార్యక్రమంలో ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చ్ 04 (ప్రజాజ్యోతి):** కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 40 మంది లబ్ధిదారులకు 40,04,640/- నలభై లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పెట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 40 మంది లబ్ధిదారులకు 40,04,640/- నలభై లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఈ రోజు 250 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్నలాగా నిలుస్తారు అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు. నిరు పేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ గారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,మహిళ సోదరీమణులు లబ్ధిదారులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యాచరణను సమర్థంగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి04(ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు రాజేశ్వరి, సుదీర్‌లతో కలిసి జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి దశలో స్పష్టమైన లక్ష్యాలతో కార్యాచరణ అమలు చేయాలని సూచించారు.

**దశలవారీ కార్యక్రమాలు ఇలా...**

మార్చి 6--15: పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక డ్రైవ్. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 6--11: ఆరోగ్యం--ఆరోగ్యకరమైన ప్రారంభాలు అంశంపై ఆరోగ్య శిబిరాలు, గర్భిణీలు, చిన్నారుల పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు. ఏప్రిల్ 13--18: "సురక్షితంగా చేరుకోండి (అరైవ్ అలైవ్)" కార్యక్రమం కింద రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు. ఏప్రిల్ 20--25: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాల అమలు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష. ఏప్రిల్ 27--మే 2: "పిల్లల భద్రత--డ్రగ్స్‌కు నో" అవగాహన కార్యక్రమాలు. మే 4--9: రైతులకు సాగు సలహాలు, ఎరువులు--విత్తనాల లభ్యత, సాగునీటి, విద్యుత్ సరఫరాపై చర్యలు. మే 11--16: విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, హాజరు, బోధన నాణ్యత సమీక్ష. మే 18--23: యువత, క్రీడల అభివృద్ధికి పోటీలు, నైపుణ్య శిక్షణలు. మే 25--30: మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల




బలోపేతం. జూన్ 1--12: పర్యావరణ పరిరక్షణలో భాగంగా వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమాలు. పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక పర్యవేక్షణమండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని తెలిపారు.

**సంక్షేమ పథకాల అమలుపై దృష్టి:**

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైనేజీ విస్తరణ, చెత్త వాహనాల వినియోగంపై పూర్తి అవగాహనతో పనిచేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల రుణాల పంపిణీ, వసూళ్లలో లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోజువారీ ప్రగతి నివేదికలు తప్పనిసరి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి రోజు నిర్వహించిన కార్యక్రమాలపై శాఖల వారీగా పూర్తి వివరాలతో రోజువారీ ప్రగతి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్ఓ మంగిలాల్, ఆర్డీవో వాసుచంద్ర, డీఆర్‌డీఏ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సోదర భావానికి నిదర్శనం - - ఇఫ్తార్ విందు

### - మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి

### - మల్కాపూర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు



**చేవెళ్ల మార్చి 04 (ప్రజా జ్యోతి):** రంజాన్ మాసం సౌభ్రాతృత్వం సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలో సయ్యద్ సద్దాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ప్రజలు విశేషంగా హాజరయ్యారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ మాసం సేవాభావం, పరస్పర గౌరవానికి సంకేతమని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొనాలంటే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని సూచించారు. రంజాన్ మాసం మత సామరస్యానికి, సోదరభావానికి మారుపేరుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రార్థనల అనంతరం ఉపవాస విరమణ చేసి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఆత్మీయత, ఐక్యత వాతావరణాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారు ఆగిరెడ్డి, మాజీ సర్పంచి శేరి శివారెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ ఫరూక్, సయ్యద్ విక్రముద్దీన్, జాఫర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దెల చింటు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

### మల్కాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో వ్యాస రచన పోటీలు



**చేవెళ్ల మార్చి 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో మల్కాపూర్ వార్డులో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు వ్యాస రచన పోటీ కూడా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు శ్రీ వి. రవి కుమార్ (మోయినాబాద్), శ్రీ రవి ప్రకాష్ (చిల్కూర్) హాజరై అగ్నిప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని ఎలా నివారించాలి, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్ల పెద్ద ప్రమాదాలు సంభవించవచ్చని, అందుకే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాస రచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# రంగుల్లో మునిగి తేలిన యువత

### మాస్ స్టెప్స్‌తో ఆకట్టుకున్న మల్లారెడ్డి



**శామీర్ పేట్, మార్చి 04,(ప్రజాజ్యోతి)** హోలీ సంబురాలు ఆంబరాన్నింటి తాకాయి. బుధవారం ఉదయం నుంచి యువతి, యువకులు రంగుల్లో మునిగి తేలారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ..హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఉమ్మడి శామీర్ పేట్ వ్యాప్తంగా హోలీ వేడుకలను యువకులు ఉత్సహంగా నిర్వహించారు. ఒకరికి ఒకరు ముఖానికి సహజ సిద్ధమైన రంగులు అద్దుకుని కేరింతలు కొట్టారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ హోలీ వేడుకల్లో మునిగి తేలారు. గల్లీ గల్లీలో హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ హోలీ సంబురాల్లో బోయిన్ పల్లి లోని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి (మేడ్చల్ ప్రస్తుత ఎమ్మెల్యే) నివాసం వద్ద హోలీ వేడుకలు జరుపుకున్నారు. డీజే సౌండ్ తో మల్లారెడ్డి మాస్ స్టెప్పులు వేస్తూ అందరినీ ఉత్సాహపరిచారు. ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.